నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 19 సెప్టెంబరు 2024 పేజీలు 8

# సీఎం చంద్రబాబును కలసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళగిరి లో సికే కన్వెన్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎన్డీయే పార్లమెంట్, శాసనసభా పక్ష సభ్యులతో జరిపిన సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి దృష్టికి ప్రకాశం జిల్లా సమస్యలను తీసుకెళ్లారు. ప్రధానంగా ఒంగోలులో విమానాశ్రయం నిర్మాణం, వెలిగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటు, మార్కాపురం మెడికల్ కాలేజి పనులు పూర్తి, బేస్తవారిపేట, ఒంగోలు ఆర్అండ్‌బి రోడ్డును నేషనల్ హైవే నాలుగు లైన్ల రోడ్డుగా స్థాయి పెంపు, రామతీర్థం జలాశయం మరమ్మతులు, కొత్తపట్నం మండలంలో సూపర్ ఆర్వో ప్లాంటు ఏర్పాటు, నడికుడి- శ్రీ కాళహస్తి రైల్వే లైను త్వరితగతిన పూర్తి, ఒంగోలులో కొత్త పేపర్ మిల్లు నిర్మాణం గురించి లిఖితపూర్వకంగా తెలియజేశారు. వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయవల్సిందిగా కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి పరిష్కారానికి తప్పక చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# ప్రకాశం వైసిపికి బిగ్ షాక్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం వైసిపికి బిగ్‌షాక్ తగిలింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను జగన్‌కు పంపించారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి అత్యంత ముఖ్యుడు, బంధువు అయిన బాలినేని పార్టీని వీడటంతో ప్రకాశం వైసిపి శ్రేణులు ఖంగుతిన్నారు. ఒంగోలు నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా బాలినేని పని చేశారు. నియోజకవర్గ నేతగా కాకుండా ప్రకాశం జిల్లా రాజకీయాలను శాసించారు. వైసిపి ఆవిర్భావం నుంచి జగన్ వెంటే నడిచిన బాలినేని గత కొంతకాలం నుంచి పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వచ్చారు. ఏకంగా అనేక సందర్భాల్లో జగన్‌పై బాలినేని అలక బూనారు. అయినా కూడా బాలినేని మాటకు, పార్టీలో ప్రాధాన్యత లభించకపోవడంతో పార్టీని వీడారని రాజకీయ విశ్లేషకులు, పార్టీ వర్గాలు చెబుతున్నారు.

**నేడు జనసేన తీర్థం?**

వైసిపికి బాలినేని రాజీనామా చేయడంతో జనసేన శ్రేణుల్లో చర్చ మొదలైంది. గత కొంతకాలంలో బాలినేని జనసేనలోకి వస్తున్నారన్న ప్రచారం హల్‌చల్ చేస్తూ వస్తుంది. ఈ క్రమంలో బాలినేని వైసిపికి రాజీనామా చేయడంతో అందరి ఆలోచనలు నిజం కాబోతున్నట్లు అర్థమవుతోంది. నేడు ఉదయం 11 గంటలకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. బాలినేనిపై వస్తున్న ప్రచారం నిజ నిర్ధారణ కావాలంటే కొంత సమయం ఎదురు చూడాల్సిందే.

- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపికి గుడ్‌బై
- పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా
- పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంటే నడిచిన బాలినేని
- పార్టీ నిర్ణయాలపై అనేక మార్లు అలక
- పార్టీని వీడుతున్నట్లు రాజీనామా లేఖ
- నేడు పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం?





# ఒంగోలు అభివృద్ధికి సహకరించండి

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నియోజకవర్గంలో పనుల ప్రతిపాదనలను, ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురు సానుకూలంగా స్పందించారు.



# వలసల నివారణకే యువతకు ఉపాధి

**భారీగా హాజరైన నిరుద్యోగ యువత - 1648 మంది నమోదు, 588 మందికి ఉద్యోగకల్పన**

**ఎవరెన్ని కుయుక్తులు పన్నినా దర్శిని అభివృద్ధి చేస్తా - వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజా మన్ననలు**

**దర్శిని అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం - మెగా జాబ్‌మేళా ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్. రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో బుధవారం మెగా జాబ్‌మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు 1648 మంది నమోదు చేసుకున్నారని, జాబ్‌మేళాకు అనూహ్య స్పందన రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వంద రోజులు ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఇతర మంత్రివర్గం సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజాపాలన సాగుతుందన్నారు. అదే స్ఫూర్తితో ఇచ్చిన మాట ప్రకారం దర్శి ప్రాంతంలో వలసలు లేకుండా అందరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ మెగా జాబ్‌మేళాను ప్రారంభించామని వెల్లడించారు. ఈ జాబ్‌మేళా ద్వారా యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా దొనకొండ, కురిచేడు ప్రాంతాలలో యువత పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, చదువుతో సంబంధం లేకుండా వృత్తి నైపుణ్యత ఆధారంగా ఉపాధి కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. మంచి జరగకూడదనే అక్కసుతో, జాబ్ మేళాను అడ్డుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,

మిగతా 3లో




# దొనకొండ ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలి

**రూ.11 లక్షల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం**

**కలెక్టర్‌కు దొనకొండ మండల టిడిపి నేతలు ఫిర్యాదు**



3 లో...

# భూసేకరణ వేగవంతం చేయాలి

**బళ్ళారి, కపడ, విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి భూములు సేకరించాలి: కలెక్టర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనుల కింద జిల్లాలో చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులతో సమావేశమై బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ప్యాకేజీ 10, 11, 12, 13, 14 కింద జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ పురోగతిపై ప్యాకేజీ వారీగా, మండలం, గ్రామాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బళ్ళారి -కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ఈ జాతీయ రహదారి పనుల కింద జిల్లాలో ప్యాకేజీ వారీగా చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం వేగవంతం చేయడంతో పాటు



మిగతా 3లో


## సీఎం రిలీఫ్ ఫండ్‌కు కాండ్రు జనార్ధన్‌రావు విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రిటైర్డ్ బోటనీ లెక్చరర్ కాండ్రు సాంబశివరావు, వారి కుమారుడు కాండ్రు జనార్ధన్ రావు వరద బాధితు లకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు ఆయన పెన్షన్ నుంచి 50 వేల 116 రూపాయలు చెక్కును ఆయన ప్రతినిధి అంగ లకుదురు సత్యనారాయణ ద్వారా బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, మోదుగుల శంకర్ రెడ్డి, కొల్లూరి వెంకట్రావు, సూరగాని శేఖర్, ధారా అశోక్, నాయకులు పాల్గొన్నారు.

## ఏబీఎం ఆస్తులు కాపాడండి

**- ఇనగలూరి మాల్యాద్రి**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఏబీఎం ఆస్తులు అన్నింటిని కాపాడాలని, ఈ ఆస్తులపై ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్లు అన్ని రద్దు చేయించి వాళ్ళను అరెస్ట్ చేయిం చాలని, ఏబీఎం విద్యా సంస్థలు రీ ఓపెనింగ్ కు సహ కరించాలని, ఏబీఎం ప్రాపర్టీస్ కస్టడియన్ ఇనగలూరి మాల్యాద్రి, పెరుమాళ్ళ శాంత ఆనంద కుమారన్, లు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ను కలసి విజ్ఞపన పత్రాన్ని అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం అందించిన లిటిల్ ఏంజెల్స్ స్కూల్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు.బాపట్ల లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ వారు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని స్కూలు యాజ మా న్యం, అధ్యాపకులు ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు.

## రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలి



పెద్ద దొర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులకు ఖరీఫ్ 2024 కాలంలో ఇప్పటి వరకు సాగు చేసిన వివిధ పంటలైన ప్రత్తి, మిరప, కంది, పొగాకు, ఆముదం, కూరగాయలు మొదలగు పంటలను ఈ పంట నమోదు ఈ నెల 23వ తేది నాటికి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వా రా పంటలను యాప్ నందు నమోదు చేసుకోవాల న్నా రు. అలాగే రైతులు ఈకేవైసి చేయించుకున్న వారికే వ్యవ సాయ పథకాలు అమలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల తెదేపా కార్యాలయం నందు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని నియో జకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాం గులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత,విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కెందుకు బాధితులు పెద్దఎత్తున తరలి వస్తున్నారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాల తో సమన్వయం చేసుకుని వీలైనంత తొం దరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసి తహసి ల్దార్ శ్రీదేవి ఎం.పి.డి.ఓ పులి శరత్,బాపట్ల మండలం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ఇరిగేషన్ డి.ఈ రమణ మూర్తి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీటీసీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో స్వచ్ఛ హి సేవ కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాల్గొని తాము స్వయంగా శుభ్రంగా ఉంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో పంచాయతీ అధికారు లకు సహకరించాలన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనుషా ఎ ఎన్ ఎం రత్నమాల లు పంచాయతీలోని గ్రీన్ అంబాసిడర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఇన్చార్జి ఎంపిడిఓ ఎలీషా బాబు , ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు లు గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్ లకు హెల్త్ కిట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి వెంకటేశ్వర రావు, ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి ఓ మహేష్, టిడిపి ఇన్చార్జి ము నిపల్లె చిన్న, మాడా శ్రీనివాసరావు, గరిగంటి శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ నర్రావుల శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో 318వ గాయత్రి హోమం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భాద్రపద పూర్ణిమ రోజున సర్వ శ్రేష్ఠమైన ఉమామహేశ్వర వ్రతం జరుపుకుంటారని హోమ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత శ్రీ హేమ వితలేశ్వర స్వామి వారి దేవస్థానంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తి శ్రద్ధలతో గాయత్రి హో మం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ పూర్వం కైలాసంలో పరమేశ్వరుడు, పార్వతి దేవి మాటలాడుకునే సందర్భంలో,జగత్తులోని సర్వం శక్తి మయ మని,సృష్టి,స్థితి,లయలు తనచే జరుపబడు తున్నా యని జగదంబ పలికిందని.అపుడు శివుడుఆగ్రహించి ఆమె నుండి తన అర్ధభాగాన్ని ఉపసంహరించు కున్నాడని పేర్కొన్నారు. ఆతరు వాత పార్వతిదేవి భయపడి గౌతమ మహర్షి చెప్పిన వ్రతం చేసి తిరిగి పరమేశ్వరుని కృపను,అర్ధ శరీరాన్ని పొంది ందని పురాణ కథనమని వెంకటేశ్వరరావు తెలిపారు.శ్రీ హేమ వితలేశ్వర స్వామి వారి దేవస్థానం లో భాద్రపద పౌర్ణమి సం దర్భంగా స్వామి వారికి,అమ్మవారికి వారి గణములకు హవి స్సులు ఇవ్వడం జరిగింది.అల్లం వెంకటేశ్వర రావు ఆధ్వర్య ంలో కె.వి.రామారావు గారి సహ కారంతో బాలాత్రిపుర సుందరి మహిళా సమాజం,గాయత్రీ పరివార్ సభ్యులు సంయుక్తంగా ప్రతినెలా పౌర్ణమి సం దర్భంగా గాయత్రి హవనం ఈ దేవాలయంలో నిర్వహి స్తున్నారు. ఈకార్యక్రమ ంలోకుసుమ కుమారి,బొమ్మిశెట్టి వాణి,పద్మజ,నాగలక్ష్మి కొత్త మాసు,అద్దేపల్లి నాగలక్ష్మి, నాగలక్ష్మి,బాల,పద్మ,బాలాత్రిపు రసుందరి,నరసమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత బాధ్యత కాదు ప్రతి ఒక్కరి కర్తవ్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యా లయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళా శాలలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమం బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్వార్ బేగ్ అధ్యక్షత వహించారు.అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్వార్ బేగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా స్వచ్ఛత, సమాజ సేవ యొక్క సం స్కృతిని పెంపొందించడంలో వాలంటీర్ల యొక్క కీలక పాత్ర ను నొక్కిచెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవ డం కొందరి బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయ న స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిత్వ శాఖ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ అధికారుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమం సెప్టెంబరు 17 నుండి అక్టోబర్ 2, 2024 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజానికి సేవ చేయడానికి, పరిశుభ్రత గురించి అవగా హన పెంపొందించడానికి రూపొందించిన వివిధ కార్యకలా పాలలో పాల్గొంటారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ బ్లెస్సి సాగర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలం టీ ర్లు కళాశాల భవనం పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 120 మందికి ఉచిత వైద్య సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గణపవరం రోడ్డులోని సత్యసాయిబాబా మందిరంలో పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ప్రముఖ సమాజ సేవకులు ఆలపాటి రమణారావు సహకా రంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ప్రమీల పాల్గొని 120 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఆయుర్వేదంలో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను సైతం తగ్గించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుర్జాహన్, ఆలపాటి రమణారావు, తుమ్మల శ్రీనివాసరావు ,జిడుగు వెంకటేశ్వర్లు, సోమరౌతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గణనా థుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండా లని, ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించ డానికి ఆ దేవదేవుడు నిరంతరం ప్రజల కు చల్లని ఆశీస్సులు అందించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మె ల్సీ,భారతీయ జనతా పార్టీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం నరాలశెట్టివారిపాలెం జనసేన యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి వద్ద ఆయన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణతో కలిసి ప్రత్యేక పూజ లు చేశారు. ఈ కార్యక్రమంలో నరాల శెట్టివారి పాలెం వార్డు పెద్దలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్యూటీ బాపట్ల ధ్యేయంగా స్వచ్ఛతా- హి- సేవా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమమును బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దిశా నిర్దేశంతో బాపట్ల మున్సిపల్ కమి షనర్ వి.నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే స్వచ్ఛతా హి సేవ 2024 షెడ్యూల్లో భాగంగా బుధవారం బాపట్ల పురపాలక సంఘము నందు 4,5,6 వార్డులలో 2 జేసీబీ లు, 5 ట్రాక్టర్ లు, 1బాబ్ కాట్, 70 మంది పారిశుధ్య కార్మికులతో మెగా శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం నందు ఎన్విరా న్మెంటల్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం



బాపట్ల మేజర్‌న్యూస్: మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి జన్మదిన వేడుకలు సందర్భంగా కానూరు గ్రామంలోని వృద్ధుల ఆశ్ర మంలో జనసేన నాయకులు చిమటా బుజ్జి, అఖండ ఫౌండేషన్ అధ్య క్షులు విన్నకోట సురేష్ (బాపట్ల జనసేన నాయ కుల, ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం జయ ప్రదంగా నిర్వహించారు. ఈ సంద ర్భం గా వృద్ధాశ్రమంలో ప్రతి ఒక్కరూ మన స్ఫూర్తిగా పేరు పేరునా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు అయినటువంటి వల్లభనేని బాలశౌరి ని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణ మనందరి బాధ్యత

**సూపరింటెండెంట్ వరుణరెడ్డి**

**జిల్లా జైల్‌లో ఖైదీలకు ఎయిడ్స్‌పై అవగాహన**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ నియంత్రణ మనందరి బాధ్యత, ప్రతీ ఒక్కరూ హెచ్‌ఐవిపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జైల్ సూపరిండెంట్ పి. వరుణరెడ్డి సూచించారు. బుధవారం బాపట్ల, ప్రకాశం జిల్లాల హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థల ఆధ్వర్యంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివిసాగర్ అధ్యక్షతన, లెప్ర ఇండియా, గ్రో స్వచ్ఛంద సంస్థ, సమన్వయంతో హెచ్‌ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు గత ఆరు వారాలుగా చేపడుతున్న 'మీకు తెలుసా' ఐ.ఈ. సి అవగాహన కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని జిల్లా కారాగరంలోని ముద్దాయిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జైల్ సూపరిండెంట్ పి. వరుణ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం ద్వారా కొంతమంది హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి అటువంటి చెడు వ్యసనాలకు బానిసలై విచక్షణ కోల్పోయి అసురక్షిత లైంగిక క్రియలు పాల్పడుతున్నారన్నారు. మీ అమూల్యమైన భవిష్యత్తుని ఈ వ్యాధులు గురై మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎవరికైనా హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి సంక్రమించినట్లయితే అటువంటి వారికి ప్రభుత్వం వారు అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జైలు జైలర్ ఎం. శ్రీనివాసులు, ఒంగోలు రిమ్స్ హాస్పటల్ డి.ఎస్. ఆర్.సి కౌన్సిలర్ ఎం. శ్రీనివాసరావు, హెల్ప్‌టిఏ ప్రాజెక్టర్ డైరెక్టర్ బివి సాగర్, జిల్లా కారాగార ఫార్మసిస్ట్ ఎం. వెంకట సురేష్, నెల్లూరు ప్రకాశం జిల్లాల లెప్ర ఇండియా ప్రిజనేర్స్ కోఆర్డినేటర్ డి. విజయ్ కుమార్, గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్‌కె పీర్ భాష గ్రో ఏఎన్ ఎం, పి. విజయలక్ష్మి, ఓఆర్‌డబ్ల్యు ఎస్‌కె బ్రహ్మాణి జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## దొనకొండ ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలి

**రూ.11లక్షల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు టిడిపి దొనకొండ మండల నేతలు ఫిర్యాదు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన దొనకొండ ఎంపిడివోపై చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకు టిడిపి దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు ఎన్.శివ కోటేశ్వరరావు, నేతలు గాలయ్య, డి. చెంచయ్యలు ఫిర్యాదు చేశారు. బుధవారం ప్రకాశం భవన్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అర్జీ ఇచ్చారు. పూర్తి వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. దొనకొండ మండల యంపిడిఓ అధికారి మండల పరిషత్ ఫండ్స్ రూ 11 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపించారు. ఆ డబ్బును తన సొంత పనులు నిమిత్తం వాడుకున్నాడని పేర్కొన్నారు. గతంలో చెక్ నెంబర్లు, తేదీలు, అమౌంట్స్‌లు జతపరచి జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశాము. కాని యంపిడిఓపై ఎటువంటి చర్యలు తీసుకోలేద న్నారు. ఇంకా నీటికి సంబంధింత అత్యవసర పనులకు సంబంధించిన ధనాన్ని డ్రా చేసి తన సొంత పనులకు వాడుకున్నాడని ఆరోపించారు. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించు సొంతానికి వాడుకున్న ఎంపిడివోపై విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎన్.శివ కోటేశ్వరరావు, డి.చెంచయ్యలు ఉన్నారు.

## వలసల నివారణకే యువతకు ఉపాధి

**మొదటి పేజీ తరువాయి** వైసీపీ శక్తులు వివాదాలు గొడవలు ఘర్షణలతో అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, మనది అభివృద్ధి మార్గం, వైసీపీది అరాచక మార్గం అన్నారు. ఇప్పటికైనా కుల ఘర్షణలు, వర్గ తగాదాలు, రాజకీయాలు మానుకొని దర్శి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని, పచ్చగా ఉండే పల్లెల్లో చిచ్చు పెట్టవద్దని, అభివృద్ధి వైపు నడిపిద్దామని కోరారు. దర్శిలో అభివృద్ధి ఏమిటో చేసి చూపుదాం, కూటమి ప్రభుత్వంలో దర్శిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా పని చేస్తానని అభివృద్ధి సమాధానంగా ముందుకు వెళ్తానని వివరించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, హెచ్.ఆర్. కో సంస్థ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, అనూష రెడ్డి, షేక్ బషీద్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు, తాళ్లూరు మండల ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నెమిలయ్య, దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వివిధహొదాల్లో ఉన్న టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భూసేకరణ వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** భూసేకరణ పనులు త్వరతగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బికెవి జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే భూములు కోల్పోయిన వారికి త్వరగా నష్టపరిహారాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, తహసీల్దార్లను ఆదేశించారు.త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసేందుకు మండల స్థాయిలో దృష్టి సారించాలన్నారు. వివాదాస్పద భూ సమస్యలను పరిష్కరించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. భూములకు నష్ట పరిహారం చెల్లింపు విషయంలో వాస్తవ హక్కుదారులకు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఎస్డిసి వరకుమార్, జిల్లా ఆటవీ శాఖ అధికారి శ్రీనివాసరావు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, ఎన్హెచ్ఏఐ పిడి విద్యాసాగర్, సంబంధిత తహసీల్దార్లు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## బాలినేని రాజీనామపై అభిమానులు సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీకి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజీనామా చేసిన సందర్భంగా ఒంగోలు నగరంలో బాలినేని అభిమానులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేన పార్టీలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరనున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఒంగోలు నగరంలో వేడుకలు నిర్వహించారు. బాలినేని రాకతో ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీకి మరింత బలం చేకూరుతోందని జనసేన ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర యాదవ్ అభిప్రాయపడ్డారు.



## మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రదర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్ తమ ఒంగోలు షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించారు. మలబార్ గోల్డ్, డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్‌కి సంబంధించిన మూల మైన సంస్థ. ఈ సంస్థ తమ ఒంగోలు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా బెతూన్ నర్సింగ్ హెూం డాక్టర్ స్వాతి ప్రారంభించారు. వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూంలో ఈనెల 18వ తేది నుండి 23 సెప్టెంబర్ 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగు తుందని షోరూం హెడ్ మైఖేల్ మనోజ్ తెలియచేశారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండీ లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందని తెలియచేశారు.

## ఒంగోలు ప్రముఖులు రూ.14,11,116 విరాళం

**సిఎం చంద్రబాబుకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితు లకు ఒంగోలు నగరంలోని ప్రముఖులు విరాళాలను అందజేశారు. వారి నుండి సేకరించిన రూ 14,11,116 లను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కలిసి నగదు చెక్కులను అందించారు. విరాళాలు అందజేసిన వారిలో స్నేహ సేవిత కమిటీ సభ్యుల రూ 5 లక్షలు, ఆచార్య రంగా కిసాన్ సమితి రూ లక్ష, భాగ్యనగర్ వాకర్స్ అసోసియేషన్ లక్ష, కె.వి నర్సింగ్ హోం హాస్పిటల్ లక్షా 50 వేలు, ఎం. అజయ్ బాబు రూ 11,116, రావిపాటి హనుమంత్ రావు రూ 50 వేలు, చుండూరి సుఖన్య రూ 50 వేలు, కట్టా వెంకటేశ్వర్లు లక్ష, రవి బాబు లింగంగుట్ల లక్ష, క్రిష్ణారావు రూ 50 వేలు, అయ్యప్ప సేవా సంఘం రూ లక్షను నగదు, చెక్కుల రూపంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు అందజేశారు.

## పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ దాతృత్వం

**- బాలుడు ఆపరేషన్‌కు రూ.10వేలు ఆర్థిక సహాయం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి దాతృత్వాన్ని చాటారు. డివిజన్ పరిధిలోని రాజా పానగల్ రోడ్డు 11వ లైన్‌లో నివాసం ఉంటున్న కొట్టే నరసింహ రావు మూడు సంవత్సరాల బాబుకు ఆపరేషన్ నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో బాబుకు మా తోచిన సహాయంగా నగదును అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, ముత్యాల రవణమ్మ,షేక్ షాహిన తదితరులు పాల్గొన్నారు.

## పేస్‌లో గేట్ ఎగ్జామ్‌పై అవగాహన



టంగుటూరు, మేజర్ న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఏసిఇ ఇంజనీరింగ్ అకాడమీలో సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్ రమేష్ మసునా నేతృత్వంలో కళాశాలలో చదువు తున్న బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు గేట్ పరీక్షపై అవగాహన అనే అంశంపై ఒక అంతర్దృష్టి సెషన్‌ను నిర్వహించింది. అతను గేట్ పరీక్ష ఆకృతిని నైపుణ్యంగా వివరించారు. ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉన్న సబ్జెక్ట్ ఎంపికలు, పరీక్షా ప్రక్రియ అన్ని క్లిష్టమైన వివరాలను కవర్ చేస్తుందన్నారు. ముఖ్యంగా ఈ గేట్ ఎగ్జామ్‌లో మంచి ర్యాంకు సాధించడం వల్ల మంచి కాలేజీల్లో ఎంటెక్ కోర్సుని ఎంచుకోవచ్చు అని అలాగే ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు పొందటకై ఎంతో గాను ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కాలేజీ లెవెల్ కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ కె.రూప అక్కేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## ఎన్డీఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల మేజర్‌న్యూస్: మంగళగిరిలో ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశం సీకే కన్వెన్షన్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ.పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పురందేశ్వరి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. ఏపీలో ఎన్డీఏ 100 రోజుల పాలనపై చర్చ.ఈ నెల 20-26 వరకు ఇంటింటికీ ఎమ్మెల్యేలు కార్యక్రమం.100 రోజుల పాలనను ప్రజలకు వివరించేలా కార్యాచరణ. శాసనసభ్యుల పనితీరుపై ముఖ్యమం



త్రి చే ప్రోగ్రెస్ కార్డు జారీ, నామినేటెడ్ పదవులతో పాటు కీలక పనులపై చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## అన్నా క్యాంటీన్‌కు లక్ష రూపాయలు విరాళం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లింగంగుంట రవిబాబు బుధవారం అన్నా క్యాంటీన్ ఖర్చులు నిమిత్తం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవంతో రాష్ట్ర పరిపాలన కొనసాగిస్తుండగా ఒకవైపు ఆర్థిక సమస్యలు, మరోవైపు ప్రకృతి విపత్తులతో ఉన్నప్పటికీ పేద ప్రజలకు గుక్కెడు అన్నం పెట్టాలని ఉద్దేశంతో నడుపుతున్న అన్నా క్యాంటీన్ కు తన వంతుగా లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే జనార్ధన్ కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రవిబాబును అభినందించారు.

## అన్న క్యాంటీన్‌కు దాతల విరాళాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముం దుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి దాతలు చెక్కులు అందచేశారు. కంభం పట్టణానికి చెందిన ఆరే బ్రహ్మ య్య రూ.10,116లు, బిజ్జాల కిషోర్ రూ.10,116లు, కొమ రోలు మండలం, గోనేపల్లె గ్రామానికి చెందిన ఏలూరి రమణయ్య రూ.10,116లు, గిద్దలూరు ప్రభుత్వ వైద శాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆదాం రూ.15వేలు చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భం గా అన్న క్యాంటీన్‌కు విరాళాలు అందచేసిన దాతలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివా సులు, గోనా చెన్నకేశవులు, కటికల భాస్కర్, అంక య్య గౌడ్, పాల్వాయి మురళి, రాజు, శేఖర్, గోడి ఓబు ల్ రెడ్డి, గంటా కృష్ణా రెడ్డి, బొమ్మిరెడ్డి శేఖర్, పిడ తల శ్రీనివాసరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజ య్, వినోద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి దాతల విరాళాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు వరద బాధితుల సహాయార్థం 4.5 లక్షల రూపాయలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు బుధవారం అందజేశారు. కందుకూరు ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిపి 2,76,063 రూపాయలను సంస్థల చైర్మన్ పొన్నం భాస్కర్ ఎమ్మెల్యేకు అందించారు. కొంతమంది విద్యార్థులు తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారని పొన్నం భాస్కర్ ఎమ్మెల్యేకు తెలిపారు. ఆ విద్యార్థులను ఎమ్మెల్యే పలకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గుర్రం వారి పాలెంకు చెందిన టిడిపి నాయకుడు దామా వెంకటేశ్వర్లు లక్ష



రూపాయలు విరాళాన్ని అందించారు. కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రామాల వెంకట కృష్ణారెడ్డి రూ.50వేలు, కందుకూరు పట్టణానికి చెందిన సత్యసాయి జ్యుయలరీ అధినేత కాకుమాని ప్రవీణ్ కుమార్ 25 వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మనస్సుతో వరద బాధితులకు సహాయం అందించిన దాతలందరికీ అభినందనలు తెలిపారు. బాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ పరిహారం ప్రకటించి వారిని ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రజలను కన్న బిడ్డల్లాగా చూసుకునే వ్యక్తి ముఖ్య మంత్రి కావడం, మన రాష్ట్రానికి గొప్ప వరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, నరేంద్ర, డీన్ మందలపు రామారావు, ప్రిన్సిపల్స్ నజీర్, మల్లికార్జున్, ఉపాధ్యాయ సిబ్బంది, ఆర్యవైశ్య ప్రముఖులు మురారి శెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు, కోట కిషోర్, గొత్తుల బాలాజీ, పువ్వాడి నరసింగరావు, తాతా లక్ష్మీనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, చలంచర్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కందుల





మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బుధవారం మార్కాపురం పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించి హాస్పటల్లో ప్రతి విభాగాన్ని తనిఖీ చేశారు. స్వయంగా కాలినడకన వెళ్లి కాలికి ఎక్స్-రే తీయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో పేషెంట్లకు అం దుతున్న సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం హాస్పిటల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ సభ్యులైన సూర పరమేశ్వర్ రెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, చెక్కా మధుసూదన్ రావు, పిల్లేబోయిన పద్మావతిని హాస్పటల్ సిబ్బందికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు ప్రతి విభాగంలో స్టాఫ్ అంకితభావంతో సేవలందించాలని త్వరలో హాస్పిటల్‌కి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని, వచ్చే నెలలో తిరిగి ప్రతి విభాగంతో సమావేశం అవుతారని అప్పటి కన్నా చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసుకోవాలని హాస్పిటల్ స్టాఫ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, హాస్పిటల్ స్టాఫ్, అధికారులు పాల్గొన్నారు.

## నేడే అన్న కాంటీన్ ప్రారంభం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు గిద్దలూరు పట్టణం నందు పేదలందరికి కేవలం రూ.5లతో ఉదయం టిఫను, మధ్యాహ్నం, రాత్రికి భోజనము ఏర్పాటు చేయుటకు గాను పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా తహసీల్దార్ వారి కార్యాలయ ఆవరణలో తేది ఈ నెల 19వ తేది గురువారం సాయంత్రం 7గంటలకు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారన్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి తప్పక హాజరు కావాలని గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ తెలిపారు.

# ఫోటో ఓటర్ల జాబితా ఇంటింటా పరిశీలన: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్ఓలతో, సమావేశం నిర్వహించి, వారికి జిల్లాలో నిర్వహిస్తున్న ఫోటోఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం షెడ్యూల్‌ను వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఫోటో ఓటర్ల జాబితాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఈ కార్యక్రమంపై ముందుగా బిఎల్ఓ లకు తగిన అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో మరణించిన ఓటర్ పేరు జాబితా నుండి తొలగించడానికి, షిఫ్ట్ అయితే సవరించడా



నికి, 18 సంవత్సరాలు దాటిన వారిని కొత్త ఓటర్‌గా ఫారం-6 ద్వారా నమోదు చేయడానికి, జాబితాలలో సరిగా ఫోటోలు కనిపించక పోయిన, తప్పులు ఉన్న నిబంధనల మేరకు సవరణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 29 నాటికి పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ జాబితాలపై క్లెయిములు అభ్యంతరాలు నవంబర్ 28 వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నవంబరు 9, 10, 23, 24 తేదీలు శని, ఆదివారాలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌వోలు అందుబాటులో ఉండి ఓటర్ల జాబితాలు, సంబంధిత ఫారాలు అందుబాటులో ఉంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 24 నాటికి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పరిష్కరించడం, 2025 జనవరి 6 నాటికి తుది ఫోటో ఓటర్ల జాబితాలు ప్రచురించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం పక్కాగా నిర్వహించ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశం లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ శ్రీలత, ఆర్డీఓ సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, కుమార్, లోకేశ్వరరావు, నాగజ్యోతి, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి వై.ఎస్.ఆర్ సి.పి ప్రతినిధి క్రాంతికుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, స్వరూప్, బి.జె.పి ప్రతినిది రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, సిపిఐ ఎం. ప్రతినిధి రఘురాం, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# వరద బాధితులకు ప్రభుత్వ ఆసరా పంపిణీకి సిద్ధం కావాలి: ఆర్. పి.సి సోడియా

బాపట్ల, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు, వరద విపత్తుతో నష్టపోయిన కుటుంబాలకు ఈనెల 20వ తేదీన నష్టపరిహారం పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఏపీ విపత్తు నిర్వహణ, రెవిన్యూశాఖ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. విపత్తు నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర రాజధాని నుంచి బుధవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు.బాపట్ల జిల్లాలో జరిగిన నష్టంపై ఏపీ విపత్తు నిర్వహణ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సిసోడియా జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్టం అంచనాల పై నివేదిక పంపాలని ఆదేశించారు. మత్స్యకారులు, చేనేతలు, వ్యవసాయ, ఉద్యానవన పంటలు తదితర అంశాలపై తదుపరి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.తీర ప్రాంతమైన బాపట్ల జిల్లాలో 7,970 గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకుని దెబ్బతిన్నాయని



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. విపత్తుతో 3 మండలాల్లోని 24 గ్రామాలు నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. 30 వేల మంది బాధితులయ్యారని కలెక్టర్ తెలిపారు. 194 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, 214 కచ్చా గృహాలు, 245 పూరీలు దెబ్బతిన్నట్లు వివరించారు. 438 గేదెల షెడ్లు దెబ్బ తిన్నాయని చెప్పారు. 24 గేదెలు, ఒక దున్నపోతు, 34 గొర్రెలు, మేకలు, 351 కోళ్లు మృతి చెందాయన్నారు. నష్టపోయిన కుటుంబాలలో నాలుగు యానాది కుటుంబాలకు ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేవని ఆయనకు వివరించారు. సదరు కుటుంబాలకు పరిహారం నేరుగా అందించడానికి అనుమతి ఇవ్వాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించిన మేరకు అత్యవసరంగా జిల్లాకు రూ.7.09 కోట్ల నిధులు కావాలని విన్నవించారు. పంట నష్టం వివరాలను లిఖితపూర్వకంగా నివేదిక పంపుతామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కి ఎమ్మెల్యే ఇంటూరి
# రూ.811063లు చెక్కు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ వరద బాధితుల కోసం కందుకూరు నియోజక వర్గానికి చెందిన పలువురు దాతలు విరాళంగా ఇచ్చిన 8,11,063 రూపాయలను చెక్కు రూపంలో లోకేష్‌కి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను వారిని ప్రోత్సహించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావును లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. విపత్తులు వచ్చిన పరిస్థితుల్లో అందరం బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధితో బాధితులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చిందన్నారు. విరాళాలు ఇచ్చిన ప్రతి దాతకు ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పాలని నాగేశ్వరరావుకు లోకేష్ సూచించారు.

## ఆస్తుల కన్నా ఆరోగ్యం మిన్న




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగారాయుడు చెరువు కట్టపైన ఆధునీకరించిన స్టేజిని డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆస్తుల కన్నా ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యం లేకపోతే ఎంత ధనం ఉన్నా నిష్ప్రయోజనమని ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై వాకర్స్ కోసం ఏర్పాటుచేసిన అరుగును సూర్యశ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ గతంలో ఏర్పాటు చేశారు. అయితే అది కొన్నాళ్లుగా శిథిలావస్థకు చేరి ఉపయోగకరం ఇంకా లేకపోవటంతో ప్రవాస భారతీయుడు ఘట్టమనేని కార్తీక్ వారి తండ్రి కృష్ణారావు జ్ఞాపకార్థం వారి ఆర్థిక సాకారంతో అరుగును మళ్లీ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. స్టేజిని డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతిరోజు ఒక గంటపాటు వాకింగ్ చేసిన అనంతరం అరగంట పాటు వ్యాయామం చేసినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వ్యాయామానికి ఈ అరుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ లక్ష రూపాయలతో అరుగును గ్రానైట్‌తో ఆధునికరించామని వాకర్స్ వ్యాయామం చేసుకొనుటకు అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, మేడి శెట్టి సుబ్బారావు, కిరణ్, జనసేన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న ఇ.సరోజనమ్మ, సిహెచ్ సునీతాదేవి సన్మాన అభినందన కార్యక్రమం బుధవారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం మెయిన్ పాఠశాల నందు జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు సరోజనమ్మ,సునీతాదేవిలను ఎపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఇఓ జె.ప్రసాదరావు, పలువురు మాట్లాడుతూ విద్యార్థులను భవిభారత పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయ వృత్తితో సాధ్యమని అలాంటి ఉపాధ్యాయులుగా మంచివిద్యాబోధన చేసి సమాజంలో అందరి అభిమానాన్ని పొంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా తాము పనిచేస్తున్న పాఠశాలల పరిధిలో విద్యార్థులు గ్రామస్థుల అభిమానం పొందుతూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు నిదర్శనమని ఉత్తమ ఉపాధ్యాయులు సరోజనమ్మ, సునీతాదేవిలను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, సన్మానగ్రహీతలు ఇ.సరోజనమ్మ, సిహెచ్ సునీతాదేవి, ఎపిటిఎఫ్ నాయకులు పి.రాజ్ కుమార్, షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, దండే శ్రీనివాసులు, కె.వి.సుబ్బయ్య, హుస్సేన్, జె.యస్.ఆనందబాబు, పి.మాలకొండయ్య, సంజీవ రాణి, డి.పున్నమ్మ, జి.వెంకటేశ్వర్లు, డి.సుబ్బారాయుడు, చంద్రశేఖర్, జి.రామకృష్ణ, కె.చెన్నయ్య, జి.పుల్లయ్య, యస్.గాంధీ, వహీద్, అహ్మద్, షేక్ రెహాన, శివప్రసాదాచారి, చినవారాయణ, నాగభూషణఆచారి, ఎలికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించటమే యూబీఐ లక్ష్యం



కొమరోలు, మేజర్‌న్యూస్: పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని స్థానిక బ్రాంచ్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ బుధవారం స్థానిక బ్రాంచ్ లో ఏర్పాటుచేసిన పెన్షనర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొందినప్పటి నుండి నేటి వరకు ఆంధ్ర బ్యాంకు కష్టమర్లుగా ఉంటూ నేడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కొనసాగుతున్న పెన్షనర్ల అందరూ కూడా తమ బ్యాంకు ఖాతాదారులుగా ఉండటం తమకెంతో గర్వకారణం అని తెలియజేశారు. స్థానిక వైద్య సిబ్బందితో పరీక్షలు నిర్వహించటం, వాటితో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని, ఉద్దేశంతో యూనియన్ సమాన్, యూనియన్ ముస్కాన్ లాంటి స్కీములు గురించి వివరించి, ఈ స్కీములను పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకునే విధంగా, వారి కుటుంబాల అభివృద్ధికి ఉపయోగించుకునే విధంగా ఖాతాదారులకు వివరించడం జరిగింది. అనంతరం సీనియర్ పెన్షనర్లను దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సీనియర్ పెన్షనర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## కొత్త బస్సులు ప్రారంభించిన
# ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ లో నాలుగు కొత్త బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆర్టీసీ డిపో వరకు స్వయంగా తానే బస్సు నడిపి అందరిని ఉత్సాహపరిచారు. మీడియాతో మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో ఏర్పడిన మార్కాపురం ఆర్టీసీ డిపో క్రమక్రమంగా ఎదిగి ఇవాళ 103 బస్సులతో పశ్చిమ ప్రకాశంలోనే మార్కాపురం పెద్ద డిపోగా ఎదిగి ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. త్వరలోనే మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చొరవ తీసుకొని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా పొదిలి పట్టణానికి చెందిన సుబ్బారావు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి లక్ష రూపాయల చెక్కును శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామ్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల లక్ష్యాలు అక్టోబర్ 2 నాటికి పూర్తి కావాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో 100 రోజుల లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల లక్ష్యాలు, వార్షిక ప్రణాళికపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వంద రోజులు లక్ష్యాలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. రక్తహీనత, పోషణ లోపం నివారణపై వైద్య అధికారులు దృష్టి పెట్టాల న్నారు. 10 కిలో మీటర్ల సిసి రోడ్ల నిర్మాణం లక్ష్యంగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు ముందుకు సాగాలన్నారు. 1,470 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం మేరకు 590 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించి లక్ష్యాలను అధిగమించాలన్నారు. రైతు బజార్లు పునః ప్రారంభించడానికి మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వాణిజ్య సముదాయాలు,వ్యాపార సంస్థల వద్ద కార్మికులకు షెడ్లు, విశ్రాంతి గదుల ఏర్పాటు, సంక్షేమపై చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్య సాధనలో అధికారుల నిర్లిప్తం ఉండరాదన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్‌ని కలిసిన సీఐ



కంభం, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీలలో భాగంగా కంభం సిఐగా కె.మల్లికార్జున బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్‌లో రిపోర్ట్ చేసుకున్న తదుపరి బుధవారం జిల్లా పోలీస్ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మహిళలు, పిల్లల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు, సైబర్ నేరాలపై అవగాహన, నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల సిఐకు దిశా నిర్దేశం చేశారు.

# సమాచార హక్కు చట్టం 2005పై సమావేశం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్జిఐ డాక్టర్ చావలి సునీత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ వారి మౌలిక ఉత్తర్వులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఎస్‌కే యండి ఫరూక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 11-5-2005 పార్లమెంట్ ఆమోదం పొందినది. 15-6-2005 రాష్ట్రపతి ఆమోదించారు. 12-10-2005 ఆమోదంలోకి వచ్చింది. సమాచార హక్కు అనగా ఏ అధికారి యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న ఏ సమాచారాన్ని అయినా పొందగలిగే హక్కు. ఉదాహరణకు పనులను, పత్రాలను తనిఖీ చేసే హక్కు, రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం, వాటి నకలు సర్టిఫైడ్ కాపీలు తీసుకోవటం. ఫ్లాపీలు, డిస్కులు టేపులు వీడియో క్యాసెట్ రూపంలో మరి ఏదైనా ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందటం. చట్టం ఉద్దేశాలను వివరిస్తూ అధికార యంత్రాంగం పారదర్శకం, జవాబుతనాన్ని తీసుకోవడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం వాటి విధానాలు ప్రజలకు జవాబుదారీగా ఉండటం, సమాచారాలు పారదర్శక ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జి.పుల్లారెడ్డి, ఈవోఆర్డి శ్రీదేవి, వీఏఎలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిబార్ సౌజన్యంతో దంత వైద్యశిబిరం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్,తక్కెళ్ళపాడు-గుంటూరు వారి సౌజన్యంతో కె శ్రీనివాసరావు సహ కార ంతో బుధవారం దంత వైద్యశిబిరం నిర్వహించారు. పాఠ శాల విద్యార్థినీ, విద్యార్థులందరి కి పరీక్షలు చేసి దంత లోపా లు ఉన్న వారిని గుర్తించి తగు సూచనల చేశారు. ప్రొఫె సర్ జె.దేవకి డాక్టర్.ఎం.సృజన, డాక్టర్.కావ్యశ్రావణ డాక్టర్.ఉజ్వల,15 మంది దంత వైద్య విద్యార్థులు పాల్గొ న్నారు. అనంతరం పాఠశాల కారస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటే శ్వరరావు, సిహెచ్ వి.ఉమా మహేశ్వరరావుల ఆధ్వర్యంలో సమస్య-పరిష్కారం చర్చావేదిక నిర్వహిం చగా,ఎస్ ఎంసి చైర్మన్ సుగుణ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో వి. సుబ్బారావు,అనూల్ హక్,కె. కోటేశ్వరమ్మ, గీతామహ లక్ష్మీ,పల్లవి, థెరిస్సా,రమ్య మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి సాగుకు నీరు ఇవ్వాలని రైతు సంఘం వినతి



మార్టూరు, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని చివరి ప్రాంత భూములకు వరి సాగుకు నీరు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘ అధ్యక్షుడు కందిమల్ల రామకోటేశ్వరవు ఆధ్వర్యంలో బుధవారం కొలలపూడి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వేదమనికి వినతిపత్రం సమర్పించారు. కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, వరదలకు నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. నీరు ఇస్తారని ఆశతో రైతులు వేలాది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి మాగాణి సాగు చేశారని తెలిపారు. రైతుల సమస్యలపై గురువారం రైతు సంఘ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఆర్.యేసయ్య, వల్లెపు వీరంజి, తెల్లప్రోలు శివయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సమీక్షించిన ఎంపీడీఓ రామచంద్రరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో 2023-24 సంవత్సరానికి సంభందించి జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులు, సామాజిక తనిఖీలపై ఉపాధి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులతో ఎంపిడిఓ రామచంద్రరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందాలకు తెలిపి సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా సమగ్రంగా చూడాలని అదేవిధంగా ఉపాధిహామీ పథకం కింద ఇతరశాఖలలో కొన్నిపనులు చేపట్టకుండా ఉండటంపై ఎపిఓను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ గ్రామసభలలో అన్నిశాఖలు అధికారులు పాల్గొనాలని సంబందిత శాఖలలో ఉపాధిపథకం కింద చేపట్టిన పనులను ప్రజలకు వివరించాలని ఎంపిడిఓ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రామచంద్రరావు, పశువైద్యాధికారి డాక్టర్ మునీర్ బాషా, ఎపిఓ వాక్యవతి, ఇసి రతన్ బాబు, హౌసింగ్ ఇంజనీర్ అసిస్టెంట్, ఉపాది, సిబ్బంది ఉన్నారు.

# వరద బాధితుల ఇక్కట్లను పట్టించుకోని మాజీ మంత్రి

## జనసేన నేత అనూరాధ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక లంక గ్రామాలను వరద ముంచెత్తడంతో ఆ ప్రాంత ప్రజల గోడును పట్టించుకోకుండా మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున వ్యవహరించటం సరికాదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు.వేమూరు మండలం కుచ్చెర్లపాడు లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2009వ సంవత్సరం నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటున్న నాగార్జున పశ్చిమ డెల్టా వాసులకు అత్యంత సన్నిహితంగా ఉండేవారని, అటువంటి మాజీ మంత్రి నాగార్జున వేమూరు నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారని,మంత్రిగా చేసిన నాగార్జున వరదల సమయంలో ఒక్క రోజు వచ్చి,ఆ ప్రాంత ప్రజలకు కనిపించి వెళ్ళటం సమంజసమేనా అని ఆమె అన్నారు. వైసీపీ అధినేత దగ్గర నుండి మంత్రులు ఎమ్మెల్యేల వరకు నా ఎస్సీ,నా ఎస్టీ,నా బీసీ,నా మైనారిటీ అంటూ గత ఐదేళ్లు కాలం గడిపారని,అటువంటి ఎస్సీ -ఎస్టీలను వరదల సమయంలో గాలికి వదిలి వేయటం సమంజసమేనా అని ఆమె ప్రశ్నించారు.

# ఆలపాడు ఫిషర్ మెన్ సొసైటీ సమావేశంలో గందరగోళం



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆలపాడు ఫిషర్మెన్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది. బుధవారం గ్రామంలోని చల్లపల్లి విగ్రహం సెంటర్ వద్ద కూచిపూడి ఫిషర్మెన్ సొసైటీ అధికారి మహిత అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది.సమావేశంలో వెంకటరమణ హరిజన మత్స్యకార సహకార సంఘం ఎన్నికలు జరగబోతున్నాయని సభ్యులు వాదోప వాదాలకు దిగారు.ఈ సందర్భంలో సభ్యుల మధ్య కొంతసేపు గం దరగోళం చోటుచేసుకుంది.ఎటువంటి సమాచారం లేకుం డా ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారంటూ ఎఫ్డిఓ ను సభ్యు లు నిలదీయగా ఇవి ఎన్నికలకు సంబంధించిన సమావేశం కాదని, కేవలం సర్వసభ్య సమావేశం మాత్రమే నిర్వహిస్తు న్నామని సభ్యులకు వివరించారు.ఈ తరుణంలో సభ్యులు సొసైటీ కి సంబంధించిన చెరువులకు సంబంధించిన వేలం పాటలు ఎన్నికల అనంతమైన నిర్వహించాలని అధికారికి విన్నవించారు.సభ్యుల సూచన మేరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్నికలు జరిగిన తర్వాతే చెరువుల వేలం పాటలు జరుగుతాయని,మహిత సమావేశంలో సభ్యులకు హామీ ఇచ్చారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించడం వల్ల సకల సౌభాగ్యాలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: టీటీడీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. అమ్మడు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాపట్ల శీలం వారి పాలెం శ్రీ కోదండ రామాలయంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం టిటిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఈ అమ్మడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయి అన్నారు. ధార్మిక చైతన్యం కలగజేయడం కోసం ప్రజల్లో భక్తి భావాన్ని నెలకొల్పడం కోసం టీటీడీ ఈ విధంగా ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ నాలుగు రోజులు భజనలు ఉపన్యాసాలు లక్ష్మీ అమ్మ వారి కుంకుమ పూజలు ఏర్పాటు చేసినట్లు అనంతలక్ష్మి తెలియజేశారు. స్థానిక సీతారామ భజన సమాజం వారు భజన సంకీర్తన చేశారు. అర్చకులు ఉంగుటూరు హిరణ్మయి, వెంకట వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓగిరాల శైలజ, శీలం రామమోహనరావు, మద్ది ఆంజనేయులు, మోదడుగు సూరిబాబు,ధర్మ ప్రచారక్ లు జంజనం హేమశంకరరావు భక్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని టిడిపి నాయకుడు అడవుల దీవి మాజీ సర్పంచ్ సాంఠి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ తహి సేవ కార్యక్రమము అడవుల దీవి సచివాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాంలో సాంఠి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పట్ల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలు భాగస్వాములై పల్లెలను పరిశుభ్రత దిశగా పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జబ్బులు బారిన పడేకంటె ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే మంచిదన్నారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసి పురవీధులలో ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాంఠి శ్రీనివాసరావు (వైయస్సార్) శ్రీను, టిడిపి నాయకులు ఉప సర్పంచ్ సయ్యద్ ఆలీ, ఎంపీటీసీ మోకా రాజేష్ ఖన్నా, కూచిపూడి మోహన్ రావు, మొర్ల రాంప్రసాద్, యేమినేని నాగలక్ష్మి, సచివాలయ సెక్రెటరీ సుబ్బారావు, మరియు సిబ్బంది అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎంవిఎస్ పార్వతి తెలిపారు. మండలంలోని వంగపాడు, కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. వివిధ పోషక పదార్థాలను అంగన్వాడి కేంద్రంలో ప్రదర్శించి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పెద్దలతో సమావేశము నిర్వహించి పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు, చిరు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని తెలిపారు. ఆటపాటలతో, బోధనాకిట్లతో బోధించే పూర్వ ప్రాథమిక విద్య కొరకు 3నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, పంచాయతీ సెక్రెట రీవెంకటకొండయ్య, డీలర్ సత్యం, ఏఎన్ఎం మున్నీసా బేగం, జాషువా, కార్యకర్తలు వై.విజయ కుమారి, రాజేశ్వరి, శైలజ, ఆశా వర్కర్ సలోమి, హెల్పర్స్ బీబిజాన్, సింధుజ, లావణ్య, మాజీ సర్పంచ్ వెంకటరత్నం, గర్భిణులు బాలిం తలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని శివాలయం సమీపంలో విద్యుత్ స్తంభాలు తక్కువ ఎత్తులో ఉండి విద్యుత్తువైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటంతో పంచాయతీ ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య అధ్వర్యంలో స్థానికులు మండల విద్యుత్ ఎఇ కె.మోహనరెడ్డి ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో శాశ్వతంగా సమస్యను పరిష్కరించే విధంగా ఎతైన విద్యుత్ స్తంభాలను బుధవారం ప్రొక్లెయినర్లతో గుంతలు తీయించి ఎటువంటి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా స్థంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఇ మోహనరెడ్డి మాట్లాడుతూ రెండురోజుల్లో విద్యుత్ వైర్లు మార్చ నున్నట్లు అంతేకాకుండా మండలంలో విద్యుత్తు సమస్యను తమదృష్టికి తీసు కువస్తే వెంటనే సమస్యను పరిష్కరించ డానికి కృషిచేస్తామని తెలిపారు. ఈసం దర్భంగా సమస్యను పరిష్కరించినందుకు విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్థానికులు అన్నారు.

## దేశాయిపేట రైతు భరోసా 3లో పొలంబడిపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ అధికారి ఐ.కాశి విశ్వనాథ్ ఆధ్వర్యంలో విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లకు పొలంబడి కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ పంట నమూనాను పరిశీలించడం జరిగినది. 2024-ఖరీఫ్ పంట నమూన కార్యక్రమను 23తేది సెప్టెంబర్ ఈ-పంట, ఈ కేవైసీ ఈనెల 25తేదీ నుండి 29తేదీ వరకు సామాజిక తనిఖీ, ఈ పంటజాబితా ప్రదర్శన, 28 తేదీ నుండి 29తేదీ సెప్టెంబర్ సామాజిక తనిఖీ గ్రీవన్సెస్ 30తేదీ సెప్టెంబర్ తుది జాబితా ప్రదర్శన- రైతు సేవా కేంద్రంలో ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హత పొందుతారన్నారు. అదే విధంగా ఈ నెల 24 తేదీ నుంచి జరగబోయే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రైతులు విధిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమ ంలో విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్ మనీషా, కావ్య, రుఫియా, సునీల్, దేశాయిపేట రైతులు పాల్గొన్నారు.


# గ్రామస్థాయి కమిటీలతో (22ఏ) భూముల రిజిస్ట్రేషన్‌లపై నివేదిక



బాపట్ల మేజర్‌న్యూస్: నిషేధిత భూముల జాబితా (22-ఏ) నుంచి తొలగించిన భూముల వివరాలపై తహసిల్దార్లు నివేదికివ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆర్డీవోలు, తహసిల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. భూములపై సమగ్రంగా రూపొందించిన నివేదికను ఈ నెల 21వ తేదీలోగా కలెక్టరేట్ కు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ అధికారులు మనస్సు దగ్గర పెట్టుకుని బాధ్యతతో పనిచేయాలన్నారు. నివేదిక తయారీలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పులు, పొరపాట్లు లేకుండా నిక్కచ్చిగా వివరాలు ఉండాలని స్పష్టం చేశారు. ఇందు కొరకు మండల, గ్రామ స్థాయిలో కమిటీలు వేశామన్నారు. ఆర్డీవో, తహసిల్దార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, మండల సర్వేయర్ కలిసి మండల స్థాయి కమిటీలో ఉంటారని చెప్పారు. తహసిల్దార్, సర్వేయర్, విఆర్ఓలు గ్రామస్థాయి కమిటీలో సభ్యులుగా ఉంటారన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల క్రయవిక్రయాలు క్రమ పద్ధతిలో జరిగాయా, చట్టం ఉల్లంఘన జరిగిందా అనే అంశాలను స్పష్టంగా నివేదించాలన్నారు. చుక్కల భూమి వివరాలు, షరతులు గల పట్టా భూమి వివరాలు స్పష్టంగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సర్వీస్ ఇనామ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో చట్టం ఉల్లంఘనకు గురైందా లేదా అనే విషయాలను స్పష్టంగా పరిశీలించి నివేదిక పంపాలన్నారు. డీకే పట్టాల దస్త్రాలు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన దస్త్రాలు, ఆర్ఓఆర్ దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సీలింగ్ ల్యాండ్ వివరాలు పునఃపరిశీలన చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆర్ఎస్ఆర్ తో సరి చూసుకోవాలన్నారు. లేదా ఆర్ ఎస్ ఏ, ఎఫ్ ఎల్ ఆర్ దస్త్రాలను పరిశీలించాలన్నారు. అసైన్డ్ భూముల్లో గత 20 ఏళ్లుగా ఉన్న వ్యక్తులు మాత్రమే ఆ భూముని అనుభవిస్తుంటే ఆ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను తహసిల్దార్లు పరిశీలించి నివేదించాలన్నారు.భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో చట్టాలను ఉల్లంఘించిన వాటిని తహసిల్దార్లు ధ్రువీకరించి నివేదిక పంపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దస్త్రాల విచారణ తదుపరి తహసిల్దార్లు పరిశీలించినట్లు స్పష్టంగా నివేదిక ఇవ్వాలన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల నుంచి స్పష్టమైన నివేదిక అందించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కెఆర్ఆర్‌సి ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, ఆర్‌డిఓలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత: సర్పంచ్ బత్తుల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీసేవ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని రేగులచెలక గ్రామ పంచాయతీలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హిసేవపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక సచివాలయం నుండి గ్రామంలో రహదారుల వెంబడి ర్యాలీప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత ప్రతిఒక్కరి భాద్యత అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిపే విధంగా ప్రతి ఒక్కరు తమయింటి పరిసరాలను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదే విధంగా ప్రతిఒక్కరు భాద్యతగా మొక్కలునాటి పెంచాలని పచ్చదనంతో గ్రామాలను నింపాలని పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పచ్చదనం పరిశుభ్రత ప్రతిఒక్కరి భాద్యత అని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



సంతనూతలపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బుధవారం సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పేద వర్గాలకు దుప్పట్లు, అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని తమ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్, సేవా సంకల్పు ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకటరమణ, వైస్ చైర్మన్ శిఘాకొల్లి ధనలక్ష్మి, సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామిచౌదరి, సెక్రెటరీ చివుకుల రాం గోపాల్, జాయింట్ సెక్రెటరీ కంకణం పాటి వెంకటేశ్వర్లు తదితరులు దీనిని పర్యవేక్షించారు. ట్రస్ట్ సభ్యులు ఎన్నారై పాతూరి సంపత్, సతీమణి సంధ్యా రాణి దంపతుల కుమార్తె సాయిశిరీజా జన్మ దిన వేడుకల్లో భాగంగా సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 13వ వారం బుధవారం పేద వర్గాలకు ఈ అన్నదాన వేడుకలను నిర్వహించారు. 50 మంది పేదలకు తాహ సిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, రెడ్‌క్రాస్ చైర్మన్ ఎస్ వెంకట రమణ తదితరులు ఆధ్వర్యంలో దుప్పటి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా తాసిల్దార్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ 13వారాల నుండి పేద వర్గాలకు వర్గాలకు అన్నదాన వేడుకలు నిర్వహించడం ఎంతో హర్షణీయమని తహసిల్దార్ ఆదిలక్ష్మి ట్రస్టు సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణపై అవగాహన

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా యడవల్లి ఎంపీపీఎస్ స్కూల్ నందు వైద్య ఆరోగ్యశాఖ, స్కూల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఆల్బెండోజోల్ టాబ్లెట్లు పంపిణీ జరిగింది. వైద్య సిబ్బంది దగ్గర ఉండి పిల్లలందరికీ ఆల్బెండు జల్‌టాబ్లెట్ మింగించడం జరిగింది. అనంతరం స్వచ్ఛత హీ సేవా కార్య క్రమం పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో పిల్లలు మానవహారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి వైద్య ఆరోగ్యశాఖ, స్కూల్ టీచర్స్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనగా స్వచ్ఛతహి కార్యక్రమం గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కొర్రపోలు పిహెచ్‌సి హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు, ఏ.ఎన్.ఎం సరస్వతి బాయ్ ఆశా కార్యకర్తలు, స్కూలు సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయితీకార్యదర్శి, మలేరియా సూపర్వైజర్



కే.ఇజ్రాయిల్ పాల్గొన్నారు. అనంతరం కొర్రపోలు పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్‌కె మొహిద్దిన్ ఆధ్వర్యంలో కొత్తూరు ఎం.పీ.పీఎస్ స్కూల్‌లో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఏ.ఎన్.ఎం మంగమ్మ, స్కూల్ టీచర్ సమక్షం లో మింగించడం జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో గోశాలకు పశు గ్రాసం (వరిగడ్డి) పంపిణీ

అద్దంకి మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని వాసవి నగర్ లోని హరిహర గోశాలకు రోటరీ మిత్రుల సౌజన్యంతో గోవులకు ఇరవై వేల రూపాయలు విలువ చేసే పశుగ్రాసం (వరిగడ్డి) పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగినది.ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకరదత్తు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి మన సమాజంలో మనిషికి పశువుకి అవినాభావ సంబంధం ఉన్నదనీ, పశువుల పెంపకం అనేది మన జీవన విధానంలో ఒక భాగం అని, ప్రత్యేకంగా ఆవుకి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని అటువంటి ఆవుల సంపదని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్న దని పేర్కొన్నారు.గోశాలకు రోటరీ తరపున గతంలో కూడా తౌడు,దాణా ఇచ్చామని, ఈరోజు ట్రక్ వరిగడ్డి రోటరీమిత్రుల సౌజన్యంతో ఇస్తున్నా మని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలి పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు) గుళ్లపల్లి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## వాకర్స్ బోరింగ్ పంపు ఏర్పాటు

చీరాల, మేజర్‌న్యూస్: ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం సందర్భంగా వాకింగ్ ప్రజల అవసరార్థం, గ్రౌండ్ నందు వాకింగ్‌సభ్యుడు మాదల చిన సుబ్బారావు ఆర్థిక సహకారంతో రూ.11వేలు విలువ గల బోరింగ్ పంపును 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ చే కొబ్బరికాయ కొట్టించి, బోరింగ్ పంపు ఏర్పాటు చేశారు. అనంతరం మాదల చిన సుబ్బారావు శ్రీకృష్ణ గోశాలకు గోవులకు ఆహారం నిమిత్తం రూ.1,500లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, నారాయణమూర్తి, మధుసూదనరావు, పూర్ణచంద్రరావు, చింతా రమేష్, వీరాంజనేయులు, తిరుపతిరావు, గుద్దంటి రమేష్, నాగేశ్వరరావు, రవి, భాస్కర్ మద్దు జయప్రసాద్, శ్రీను, వాకింగ్ మిత్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవపై సైక్లింగ్ అవగాహన ర్యాలీ




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో బుధవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సైక్లింగ్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.మస్తాన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, వెలుగు ఏ.పి.ఎం దర్శనం పోలయ్య, ప్రధానోపాధ్యాయులు. నారాయణ రెడ్డి, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ప్రథమ చికిత్సపై శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రథమ చికిత్సపై పారి శుద్ధ్య కార్మికులు అవగాహన కలిగి ఉండా లని మున్సి పాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ సమావేశం హాలులో బుధవారం పారిశుద్ధ్య కార్మికు లకు ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స చేసే సమయంలో వ్యక్తిగత భద్రత పాటిస్తూ, ఇతరులకు చికిత్స చేయాలన్నారు. ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియర్ష నందా కార్మికులకు ప్రథమ చికిత్స విధానాలపై శిక్షణ ఇచ్చారు. వైద్యశాలకు చేరుకునేలోపు ప్రథమ చికిత్స చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మెప్మా సిఎమ్ఎమ్ రఘు, శానిటరీ కార్యదర్శులు రమణారెడ్డి, పవన్, రాజశేఖర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చదలవాడ పశుక్షేత్రం వేలంపాటలో 6.52 లక్షల ఆదాయం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలో వివిధ కేటగిరీలకు చెందిన ఒంగోలు జాతి పశువులకు సంబందించి మొత్తం 66 పశువులను బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ పాటలలో 56 మంది రైతులు పాల్గొని 50 పశువులను వేలం పాటద్వార తమస్వంతం చేసుకున్నారు. తద్వార 6 52,000 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని పశక్షేత్రం డిడి బి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎల్‌డిఏ గుంటూరు హెడ్ ఆఫీస్ నుండి డాక్టర్ గౌతమ్ కుమార్, డిఎల్‌డిఏ చైర్మన్ ఓదాలో డాక్టర్ ఏ. రమేష్, నాగులుప్పలపాడు పశువైద్యశాల ఏడి డాక్టర్ ఎస్. నాగభూషణరావు, క్షేత్రంలోని పశువైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటికి బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోషియేషన్ చెక్కు అందజేత



బాపట్ల, మేజర్‌న్యూస్: వరద బాధితులను ఆదుకునేందుకు బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోషియేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. పల్నాడు, బాపట్లకు చెందిన ఆయా సంస్థల ప్రతినిధులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను రాష్ట్ర సచివాలయం వెలగపూడిలో కలిసి రూ.50,50,000 చెక్కును అందజేశారు.

మను గ్రానైట్స్ - రూ. 5 లక్షలు
ఏ. నరసింహారావు క్వారీ - రూ. 5 లక్షలు
వీరాంజనేయ క్వారీ - రూ. 5 లక్షలు
కామేపల్లి ఎక్స్ పోర్ట్స్ - రూ. 5 లక్షలు
గగన్ మినరల్స్ - రూ. 2.5 లక్షలు
సౌదామిని గ్రానైట్స్ - రూ. 5 లక్షలు
ఇంపీరియల్ గ్రానైట్స్ - రూ.4 లక్షలు
గౌతమ్ గ్రానైట్స్ - రూ. 2 లక్షలు
మధుకాన్ గ్రానైట్స్ - రూ. 1 లక్ష
శ్రీ విష్ణు గ్రానైట్స్ - రూ. 1 లక్ష
వీరభద్ర మినరల్స్ ప్రై.లి - రూ.5 లక్షలు
మన్నేపల్లి వెంకటరావు - రూ. లక్ష
వీర హనుమాన్ గ్రానైట్స్ - రూ. 2లక్షలు
వీర హనుమాన్ మినరల్స్ - రూ.2 లక్షలు
స్వస్తిక్ ఎక్స్‌పోర్ట్స్ - రూ. 2 లక్షలు
కే.బీ రాక్స్ - రూ. 3 లక్షలు

వీరితో పాటు మరికొందరు దాతలు కూడా సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులను అందించారు.

చింతా శ్రీకాంత్ - రూ. లక్ష
కుర్రవానిపాలెం గ్రామస్థులు - రూ. లక్ష
అనంత లక్ష్మీ - రూ. 87వేలు
మల్లిపెద్ది హనుమంతరావు - రూ. 10,116
కొట్టె రవీంద్ర - రూ. లక్ష
జే పంగలూరు వెలుగు సభ్యులు - రూ. 1,01,116
అద్దంకి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ - రూ. 20,116
కర్రి సత్యనారాయణ ఇంకొల్లు - రూ.50 వేలు
దూళ్లిపాళ్ల రాధ మాధవి రామకూరు- రూ.1,70,000

## 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన' పథకాన్ని

# సక్రమంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా విద్యాఖాధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో, ఆహార పట్టికను అమలుచేసే విషయంలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు పాఠశాలల్లో పెడుతున్న భోజనం ఇష్టంగానే తింటున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంను తరచూ పరిశీలించాలని సూచించారు. పాఠశాలల్లో రక్షిత మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీ వారు మాట్లాడుతూ, వారంలో రెండు రోజులపాటు పులిహోర పెడుతున్నారని, దానిని ఒక రోజుకు కుదించాలని సూచించారు. కోడి గుడ్లను ఉడికించి 5 రోజులు ఇస్తున్నారని, రెండు మూడు రోజులు కోడిగుడ్డు కర్రీ రూపంలో ఇస్తే బాగుంటుందని అన్నారు. రాగి జావను తీసుకోవడానికి పిల్లలు ఇష్టపడటం లేదని, రాగి లడ్డు, లేదా బిస్కెట్ల రూపంలో ఇవ్వాలని, అలాగే రైసు, సాంబారు విడిగా వుంటే బాగుంటుందని ఉపాధ్యాయులు కలెక్టరు వివరించారు. మెనూ చార్జీలు పెంచాలని, ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీ సరిపోవడం లేదని, అలాగే తక్కువ రేటుతో గ్యాస్ సరఫరా చేయాలని కుకింగ్ ఏజెన్సీ నిర్వహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార పట్టికలో మార్పులు చేస్తూ ప్రభుత్వానికి నివేదికను పంపుతామన్నారు. మధ్యాహ్న బడి భోజన పథకంగా అమలుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే విద్యా బోధనతో పాటు పాఠశాల నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ఇంప్రూవ్మెంట్, వాటర్ సదుపాయం, హ్యాండ్ వాష్ ప్రక్రియ తదితర అంశాలపై కూడా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, డిప్యూటీ డిఈఓ సుబ్బారావు, ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకులు పూజ



అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి బుధవారం పౌర్ణమి సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ, ఉష్ట్రవాహనానికి నారికేళఫల సమర్పణ జరిగింది. తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకులతో పూజా కార్యక్రమము అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన రెండెద్దుల రవీంద్రారెడ్డి దేవకీదేవి కుమారుడు హేమచంద్ర రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**చంద్రన్న 100 రోజుల పాలనకు వందనం**

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోసం చంద్రబాబు నిరంతరం శ్రామికుడు చంద్రన్న అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల కోలాహలాల మధ్య బుధవారం సాయంత్రం కేక్ కటింగ్ కార్యక్రమంను నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన 100 రోజు పాలనలో ప్రజల కోసం, ఇచ్చిన మాట కోసం 100 అద్భుతమైన సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న మహా నాయకుడు చంద్రబాబు నాయుడు ని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు ఐటీ శాఖ లోకేష్ బాబు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, వంద రోజులలో కూటమి ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపిందని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, ముండ్లమూరు మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, దొనకొండ మండల అధ్యక్షుడు శివ కోటేశ్వరరావు, కురిచేడు మండల అధ్యక్షుడు నెమలయ్య, పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







## జగన్ రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానిపై కేసులు

### నీలి మీడియా తప్పుడు రాతలు మానుకోవాలి

### మీడియాతో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షులు రావుల పద్మజ




ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానిపై కేసులు పెట్టారని, నీలి మీడియా తప్పుడు వ్రాతలు రాయడం మానుకోవాలని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షులు రావుల పద్మజ హెచ్చరించారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ మాట్లాడుతూ జత్వానీ కేసులో భయంతోనే నీలి మీడియా తప్పుడు రాతలు వ్రాస్తుందని మండిపడ్డారు. నీలి మీడియాలో మహిళలపై కించపరుస్తు తప్పుగా రాయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జత్వాని కేసుకు దేశవ్యాప్త మద్దతు లభిస్తుంది. నీలి మీడియా మాత్రం దోషులను కాపాడేందుకు తప్పుడు రాతలు రాస్తుంది. కుట్రపూరితంగా మహిళలందిరినీ ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారు. ఇది వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనం. జగన్ మోహన్‌రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానిపై కేసులు, జత్వానిని, ఆమె తల్లిదండ్రులను దారుణంగా హింసించారు. 151 సీట్లు నుండి 11కు పడిపోయేసరికి జగన్‌రెడ్డి మైండ్‌బ్లాక్ అయ్యిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కూటమి ప్రభుత్వంలో చేస్తామంటే కుదరదు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి అనంతమ్మ, నియోజక తెలుగు మహిళ అధ్యక్షురాలు నిడమానూరి పావని, టౌన్ తెలుగు మహిళ అధ్యక్షురాలు పసుపులేటి సునీత, జనసేన నగర జనరల్ సెక్రటరీ ప్రమీలలు ఉన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు కోటారెడ్డి నగర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్ బుధవారం జరిగాయి. స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం, క్రికెట్ తదితర ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.ఆర్.ఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్ స్కూలు జెండాను ఎగురవేశారు. డీన్ జి.బ్రహ్మయ్య స్పోర్ట్స్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ పిల్లలకి చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాల యాజమాన్యం ఫిజికల్ డైరెక్టర్‌ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జి శివయ్య, ఆర్ఐ వై.అనిల్ కుమార్, కోఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, పి.ఈ.టి కిషోర్, ఏవో సురేష్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు జరుగుమల్లిలో పౌష్టికాహార మహోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జరుగుమల్లి కామేపల్లి సెక్టార్స్ సూపర్వైజర్లు ఎల్.విజయ, ఎం.భారతి బుధవారం ఓ ప్రకటన తెలిపారు. ఈనెల ఒకటో తేదీ నుంచి సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టిక ఆహార మహోత్సవ వేడుకలు నిర్వహించినట్టు వారు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఈ కార్యక్రమం రెండు సెక్టార్ పరిధిలో ఇక్కడ ఈ కార్యక్ర మం చేపడుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, ఎంఆర్ఓ వైద్య అధికారి, ఎంపీపీ, ఐసిడిఎస్ సిడిపిఓ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు.

## 21న ఆటల పోటీలకు ఎంపిక

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు, ఎంపికలు ఈ నెల 21 వతేదిన మండలంలోని నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14, 17 సంవత్సరాల లోపు విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మండల కోఆర్డినేటర్ ఎన్.వేణుగోపాలరావు తెలిపారు. ఎంపికలలో పాల్గొనే వారి వివరాలు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, ఆర్గనైజర్ గడ్డం వెంకట్రావుకు తెలియజేయాలని తెలిపారు. ఈనెల 21వతేదిన యోగ, చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాలలో జరుగుతాయి. ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు అండర్ 14 విభాగంలో 2011 జనవరి 1 తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. అండర్-17 విభాగంలో 2008 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అయి ఉండాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు జనన ధృవీకరణ పత్రం, ప్రదానోపాధ్యా యుల సంతకం చేసిన పత్రాలు తీసుకొనిరావాలని తెలిపారు.

## జన్మన్‌పై సమీక్ష సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డిఎల్‌డిఓ సాయికుమార్ ఆధ్వర్యంలో జరగబోవు ప్రధానమంత్రి జన్మన్ కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలతో సమీక్ష సమావేశం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈఓఆర్‌డి అంజలీదేవి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో రెండవ రోజు స్వచ్ఛత సేవా కార్యక్రమం భాగంగా ఈ గ్రామంలో తొలుత విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి చాలా మంచిదని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద హి సేవా కార్యక్రమం ఇది గ్రామంలో అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామాలలో ప్రజలందరూ సహకరించి స్వచ్ఛ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొవాలన్నారు. గాంధీజీ కలలను గన్న సమాజాన్ని తీసుకుందామన్నారు. పాఠశాల కళాశాల విద్యార్థులు రైతులు స్వచ్ఛంద సంస్థలు తదితలతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా శుభ్రం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు పెద్ద ఎత్తున ప్రజలందరికీ భాగ్యస్వామ్యంతో సమాధానం ద్వారా పరిశుభ్రత ప్రాంతాలను పరిశుభ్రపరిచే సంపూర్ణ స్వచ్ఛతా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహిస్తారని కేటాయించిన తేదీల్లో ఆయా శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో కృషి ఉజ్వల భవిష్యత్తుకు పునాది



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వపాడు పంచాయితీలోని కస్తూర్బా గాంధీ స్కూల్లో విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్ కు పునాది వేసుకోగలరు. అటువంటి పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలు. గత సంవత్సరం మార్చినెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ మారుతీ దేవి మాట్లాడుతూ విద్యారంగంలో పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రధానమంత్రి గుర్తించిన రాంభూపాల్ రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనకెంతో గర్వకారణం. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు, ప్రశంసా పత్రాలు రాంభూపాల్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి నరసింహులు, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలుజువ్వలపాడు సచివాలయ సిబ్బంది, కెజిబివి సిబ్బంది, మండల అభివృద్ధి అధికారి నరసింహులు, రాంభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా కళాశాలలో నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థినులు అందరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి, కలుషిత ఆహార పదార్థాల జోలికి వెళ్లకూడదని సూచించారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు వి. శ్రీలక్ష్మి నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించే విధానం మరియు ప్రవేశించిన తర్వాత కనిపించే లక్షణాలు గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.సుధారాణి, సిహెచ్ శ్రీనివాసరావు ఆల్బెండజోల్ టాబ్లెట్లను విద్యార్థినులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డి.అనంతలక్ష్మి, అడిషనల్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరెడ్డి, జెకెసి ఎఫ్‌టియంజె ఎన్.సురేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 2024-25 ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ఎన్రోల్మెంట్ డ్రైవ్



చీరాల, మేజర్‌న్యూస్: 2024-25 ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ లో భాగంగా బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను అనుసరిస్తూ చీరాల మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ఈపూరుపాలెం, సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్, డిప్యూటీ డిఈవో కార్యాలయాన్ని సందర్శించటం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశ వర్కర్లు, డ్వాక్రా మహిళలు మొదలైన వారికి ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకొని టెన్త్ క్లాసు, ఇంటర్మీడియట్‌లో ప్రవేశించి తద్వారా ఉన్నత మైన అవకాశాలను పొందవచ్చునని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సమన్వయకర్త ఎం.శ్రీనివాస్ రావు, జిల్లా సమన్వయకర్త డి.సంజయ్ కుమార్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై 'స్వచ్ఛత రన్'తో అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలక శాఖ, కనిగిరి మున్సి పాలిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలో 2 కె స్వచ్ఛత పరుగు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియెల్ జోసఫ్ లు మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం, పళ్ళు తోము కోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధిం చిన అలవాట్లను మనం తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య వంతంగా ఉండవచ్చునని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎఈ కోటేశ్వర రావు, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, సచివాలయం శానిటరీ కార్యదర్శులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, విజేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణోదర్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది విజేత జూనియర్ కళాశాల విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 10వేల ఫైర్ క్రాకర్స్ పోలీసులు స్వాధీనం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం లోని కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో నిరంజన్ తండ్రి వెంకటేశ్వర్లు అను అతను ఇంటిపై గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే.సురేష్ వారి బృందం తనిఖీ చేయగా ఇంట్లో లైసెన్సు లేకుండా షుమారు 10వేల ఫైర్ క్రాకేర్స్ (టపాసులు) ఉన్నందున వాటిని స్వాధీనపరుచుకొని అతను మీద కేసు నమోదు చేశారన్నారు.

## సీపీఎం నేత సీతారాం ఏచూరికి నివాళి



టంగుటూరు, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ పొందూరు గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి వేజండ్ల సింగయ్య అధ్యక్షతన జరిగింది. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వేజండ్ల హనుమంతరావు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీరాస్, వేజండ్ల వెంకటరత్నం, వి.సుబ్బా రావు, భీమవరపు రమణయ్య, ముప్పారాజు రమేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో స్వచ్ఛభారత్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు స్వచ్ఛతాహీ సేవలో భాగంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయ ణరెడ్డి సూచనలతో బుధవారం భైరవకో నలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఈసందర్భంగా దేవస్థానం పరిసరాలను పరిశుభ్రం చేసి చెత్తాచెదారం లేకుండా చేశారు. అదేవి ధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రతిరోజూ నిర్ణీత సమయంలో గాంధీజయంతి వర కు భైరవకోన దేవస్థానం పరిసరాలు రహదారులు జలపాతం వద్ద స్వచ్ఛ భారత్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు పర్యాటకులు సహకరించాలని అర్చకులు, దేవస్థానం సిబ్బంది అన్నారు. ఈ సందర్భంగా చీపుర్లతో పరి సరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో క్లిష్టమైన జీర్ణకోశ వ్యాధికి చికిత్స



## ప్రకాశం జిల్లాలో తొలి సారిగా అత్యాధునిక 'పార్ట్' వైద్యం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో క్లిష్టమైన జీర్ణకోశ వ్యాధికి విజవంతంగా చికిత్సను అందించారు. ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక 'పార్ట్' వైద్య చికిత్సను చేసినట్లు బుధవారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్య బృందం పూర్తి వివరాలను వెల్లడించారు. కంభం పట్టణానికి చెందిన 65 సంవత్సరాల వ్యక్తికి తీవ్రమైన రక్తపు వాంతుల సమస్యతో బాద పడుతూ ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఒంగోలుకు రావడం వచ్చారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ జీర్ణకోశ వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ దివి విదేహ ఆ రోగికి ఎండోస్కోపీ పరీక్ష నిర్వహించగా కాలేయవ్యాధితో అన్నవాహిక లోపలవైపు బయట వైపు అన్నవాహిక క్రింద భాగంలో నాళాలు ఉబ్బి ఉంది. రక్తస్రావమవుతున్నట్లు నిర్ధారణ అయింది. ఎండోస్కోపీ చికిత్స ద్వారా 'గ్లూ'ను రక్తనాళాలకు పంపించి రక్త స్రావాన్ని కంట్రోల్ చేయటం జరిగింది.

తదుపరి సీటీస్కాన్ పరీక్ష నిర్వహించగా రక్త నాళాలు ఉబ్బి ఉండటంవలన మళ్లీ రక్త స్రావం అయ్యే అవకాశం ఉండటంతో దానిని తగ్గించడానికి ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాల జిస్ట్ డాక్టర్ తేజ సహకారం తీసు కోవడం జరిగింది. డాక్టర్ తేజ చామల మాట్లా డుతూ ఇటువంటి పరిస్థితులలో ఉన్న రోగికి అత్యాధు నికమైన 'పార్ట్' చికిత్స అవసరమని నిర్ధారించి, అన్నవాహిక దిగువ భాగంలో ఉండే సిరలలో తీవ్రమైన రక్త స్రావం జరుగుతున్న పరిస్థితులలో ఆ రక్త స్రావాన్ని ఆపడానికి తద్వారా ప్రాణహాని నుంచి కాపాడటానికి అత్యాధునిక మినిమల్ ఇన్వేజివ్ చికిత్సా విధానమైన 'ప్లగ్డ్ అసిస్టెడ్ రెట్రోగ్రేడ్ ట్రాన్సవీనస్ (పార్ట్)ప్రక్రియ ద్వారా తీవ్రమైన రక్తస్రావాన్ని ఆపడం ద్వారా రోగిని ప్రాణహాని ట్రాన్సవీనస్ అబ్లిటరేషన్' నుంచి కాపాడటం జరిగిందని తెలియచేశారు. ప్రకాశం జిల్లాలో ఇటువంటి అత్యాధునిక చికిత్సా విధా నం మొదటి సారిగా నిర్వహించిన వైద్యులను ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేంజింగ్ డైరెక్టర్ డాక్టర్. పోతినేని రమేష్ బాబు అభినందించారు.

ఈ సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వంశీ కృష్ణ, స్ట్రాటజీ లీడ్ డాక్టర్ కళ్యాణ్, గ్రూప్ మార్కెటింగ్ హెడ్ డాక్టర్. యలవర్తి కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్17 విభాగం లో ఈనెల 20వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రి తెలిపారు. ఖోఖో, అథ్లెటిక్స్, యోగా, బ్యాడ్మింటన్ మండల స్థాయిలో జరుగుతాయని అన్ని పాఠశాల విద్యా ర్థులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 2011 జనవరి ఒకటవ తేది తర్వాత జన్మించినవారు అండర్ 14 విభాగంలో, 2008 జనవరి ఒకటవ తేది తర్వాత జన్మించినవారు అండర్ 17 విభాగంలో పాల్గొనేం దుకు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ధ్రువీ కరణ పత్రం ఇతర నిర్ధారణ పత్రాలతో హాజరు కావాలన్నారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో సహా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కందులపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ, ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, జెడ్‌పీటిసి కొత్తపల్లి జ్యోతి, ఎమ్ఈఓ మాల్యాద్రి, మండల హైస్కూల్ పిఈటిఎల్ కోట, పెద్ద నల్లగాల్వ, గర్ల్స్ హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మండల తహసిల్దార్ పీ.మధుసూదన్ రావు అదుపులోనికి తీసుకొని కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. మండలంలో అధికారి కంగా ఇసుక రీచ్ లేకపోయినప్పటికీ గ్రామంలో ఇండ్ల నిర్మానాలకు, పాఠశాలల్లో జరుగుతున్న భవన నిర్మాణాలు పూర్తి చేయడానికి ఇసుక అవసరమై ఉన్నది. గ్రామాల్లో తోలే ఇసుకపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇప్పటికీ ఇవ్వలేదు. కేవలం ఇసుక రీచులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మార్గదర్శకాలను ఇచ్చింది. అయితే కొత్తపట్నం మండలంలో ఇసుకను డంపింగ్ చేసి టర్బోలతో ఇతర ప్రాంతాలకు తరలించే వారిపై కేసులు పెట్టకుండా కేవలం గ్రామాల్లో అంతర్గతంగా ఇసుకను తోలే ట్రాక్టర్లను మాత్రమే అదుపులోనికి తీసుకోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత మండలాల తహసిల్దారులకు ఆదేశాలు ఇవ్వడంతో మంగళవారం రాత్రి వీఆర్వోలు, వీఆర్ఏలు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో పర్యటించి ఇసుకతో తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఒక జెసిబిను అదుపులోనికి తీసుకొని తాసిల్దార్ పీ.మధుసూదన్ రావు సమక్షంలో కొత్తపట్నం ఎస్సై సుధాకర్‌కు అప్పగించినట్లు సమాచారం. వెంటనే కొత్తపట్నం ఎస్సై సుధాకర్ విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# వరద బాధితులకు సహాయం అందించిన వెల్లలచెరువు వాసి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన చింతా శ్రీకాంత్ వ్యాపార నిమిత్తం పోలెండు దేశంలో నివసిస్తు న్నారు. ఇటీవల వర్షాలకు విజయవాడ మహానగరం దెబ్బ చిన్న విషయం తెలుసుకున్న చింతా శ్రీకాంత్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కును మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# జమ్ము, చిల్లచెట్లు, పూడిక తొలగించాలి

## ఎమ్మెల్యే బీఎన్‌కు రైతుకౌలు రైతు సంఘాల వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని కాలువలు జమ్ము చిల్లచెట్లు పూడిక నిండుకొని చివరి భూముల వరకు నీరందని పరిస్థితి నెలకొందని వాటిని తొలగించి చివరి భూముల వరకు నీరందించాలని కోరుతూ బుధవారం రైతు కౌలు రైతు సంఘాల ఆద్వర్యంలో స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ కు వినతి పత్రం అందచేసారు ఈసందర్భంగా ఆసంఘాల నాయకులు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో ఖరీఫ్ లో 40వేల ఎకరాలు, రబీలో 80వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు ఐదు మండలలాల ప్రజలకు దాహర్తి తీర్చేందుకు రూపన కల్పన చేసారు ఈనేపద్యంలో గత ఏడాది ప్రాజెక్టు గేట్లు కొట్టుకు పోయి మరమ్మతులకు నోచుకోక గతపాలకుల నిర్లక్ష్యం కారణంగా ఒక్కతడికి నీరందని పరిస్థితి నెలకొనడంతో సాగునీటికీ త్రాగునీటికీ రైతాంగం ప్రజలు పలుఇబ్బందులు ఏదుర్కొన్నారు. దీంతో పాటుగా ప్రాజెక్టుకు సంబందించి పనులు పూర్తి స్థాయి పనులు నేటికి పూర్తి కాలేదు కొన్నిచోట్ల చిన్నకాలువలకు భుసేకరణ కూడ జరగలేదు దాంతో కొన్నిచోట్ల జాయింట్ లు కలవని పరిస్థితి నెలకొందన్నారు. కాలువల పూడిక తొలగిస్తే చివరి భూముల వరకు నీరందుతుందని అడగగా ప్రభుత్వం నుండి నిదుల మంజూరు కావడంలేదని ప్రాజెక్టు అధికారులు అంటున్నారు. ఈ నేపద్యంలో పూడిక తీతకు నిదులు కేటాయించి అసంపూర్తిగా మిగిలిన పోయిన పనులను పూర్తి చేయించి చివరిభూముల వరకు నీరందంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కౌలురైతు సంఘాల నాయకులు జాలా అంజయ్య, జె. జయంతిబాబు, ఎస్‌కె మాబు, పమిడి వెంకట్రావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, టి. శ్రీకాంత్, యోనా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో వరద బాధితులకు సహాయం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాం పురం గ్రామంలో విజయ వాడ వరద బాధితుల సహాయార్థం కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు సానికొమ్ము తిరు పతి రెడ్డి ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి విరాళాలు వసూలు చేయడం జరిగింది.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నాగులుప్పలపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లాకార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం జరిగిన పోలరాట పలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అప్పటి నుండి కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి కార్మికులకు ప్రమాధ భీమా కుమార్తె వివాహలకు, భార్య ప్రసవానికి నిధులు కేటాయించడంతో పాటు పిల్లల స్కాలర్ షిప్పు లాంటి సంక్షేమ పదకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ఈనేపద్యం లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 1214జిఓ తీసుకువచ్చి సంక్షేమబోర్డు కార్యకలాపాలను నిలిపి వేసిందని విమర్శించారు అదేవిదంగా సంక్షేమ బోర్డు నిధులను దారిమల్లించి కార్మికులకు ద్రోహం చేసారన్నారు తద్వార కార్మికులకు భీమాసౌకర్యం ఎటువంటి పదకాలు అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇసుక కొరత ఏర్పడి కార్మికులకు పనులు కోల్పోతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అద్యక్ష, కార్యదర్శులు ఎన్.రామారావు, జి.బసవపున్నయ్య, గుంజి అంకమ్మ, యు. నాగేశ్వరరావు, జె. భాస్కరరావు, ఎం. ఏసురత్నం, కె. భాస్కరరావు, జి. శ్రీను పాల్గొన్నారు.

# వరద బాధిత రైతులకు న్యాయవాదుల సంఘం పశుగ్రాస పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: ఇటీవల విజయవాడలో వర్ష ప్రభావానికి అతలాకుతలమైన వరద ముంపు ప్రాంతాలకు చీరాల బార్ అసోసియేషన్ సంఘం న్యాయవాదులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ముంపులకు గురైన ప్రాంతాల్లోని కొల్లూరు మండలం తోకావారిపాలెం భారి వర్షాలకు అతలాకుతలం అయ్యిందన్నారు. ప్రభుత్వం వరద భాదితులకు సహాయ చర్యలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా చీరాల న్యాయవాదులు విన్నూతంగా ఆలోచించి 25 వేల రూపాయిలతో ఓ ట్రాక్టర్ వరిగడ్డిని కొనుగోలు చేసి పశుపోషకులకు అందించేందుకు చీరాలనుండి తోకవారి పాలెంకు తరలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీనివాసనగర్‌లో పారిశుద్ధ్య పనులు

## స్వచ్ఛభారత్‌పై సైకిల్‌తో అవగాహన ర్యాలీ

పామూరు, మేజర్‌న్యూస్: మేజర్ గ్రామ పంచాయతీ పామూరు పట్టణంలోని శ్రీనివాసనగర్ ప్రాంతంలో బుధవారం పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా స్టాగ్నెట్ వాటర్ గుర్తించి రహదారుల వెంబడి బ్లీచింగ్, ఎబ్బేట్టు స్ప్రే చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణకు ప్రజలు సహకరించాలని అదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థులతో కలిసి పట్టణంలో సైకిల్‌తో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, రత్న కుమార్, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

